# మనవే'మన పద్యాలు

**ఆ. వె. తల్లిదండ్రులెన్ని తనదు జన్మములెన్ని**
**తిరిగి యెఱుగనట్టి దారులెన్ని**
**స్థిరము నస్థిరమును తెలియలేడజ్ఞాని**
**విశ్వదాభిరామ వినురవేమ!**

**అర్థములు** : యెఱుగనట్టి = తెలియనటువంటి.
స్థిరము = నిలకడగా ఎల్లప్పుడూ లభించేది.
అస్థిరము = నిలకడ లేనిది, నశించిపోయేది.

**తాత్పర్యము** : మనము గతములో ఎన్ని జన్మలు ఎత్తి ఉన్నమో ఎవరికీ తెలియదు. మనకి ఎంతమంది తల్లిదండ్రులుగా వచ్చారో మనకి తెలియదు. ఎన్ని జన్మలు దాటుతూ వచ్చినా, ప్రతి జన్మా కొత్తదే. తిరిగి తిరిగి ఎన్నిసార్లు ఈ జన్మను పొందుతున్నా, మనకు ఆ దారిని గురించిన సరియైన అవగాహన లేదు. 'ఏ వస్తువు ఎల్లప్పుడూ నిలిచి ఉండేది? ఏది నశిస్తుంది?' అన్న జ్ఞానము లేక అజ్ఞానములో కొట్టుకుపోతున్నాము. ఏది స్థిరము, ఏది అస్థిరము అన్న జ్ఞానము పొందిన మానవుడు ధన్యుడు కదా!

**ఆ. వె. ఇచ్చువాని యొద్ద నీయని వాడున్న**
**చచ్చుగాని యీవి సాగనీడు**
**కల్పతరువు క్రింద గచ్చపొదున్నట్లు**
**విశ్వదాభిరామ వినురవేమ!**

**అర్థములు** : ఇచ్చువాని = దానగుణము కలిగిన వాని; ఈయనివాడు = దానగుణము లేనివాడు;
చచ్చుగాని = తను చనిపోవుటకైననూ సిద్ధపడునుగాని; ఈవి = దాతృత్వమును;
సాగనీడు = సాగనివ్వడు; కల్పతరువు = కల్పవృక్షము; గచ్చపొదు = ముళ్ళపొద;

**తాత్పర్యము:** కల్పవృక్షము క్రింద ముళ్ళపొదయున్న, ఆ కల్పవృక్షమును చేరువారిని ఆ ముళ్ళపొద అడ్డుగా యుండి ఆటంకము కల్గించును. అదేవిధముగా దానగుణము కలిగినవాని చెంత లోభియున్నచో, వాడు ప్రాణములు విడుచుటకైననూ సిద్ధపడునుగాని, దాత చేయు దానములను చేయనివ్వడు.

*(ఇందులో కొంత భాగము స్వామి చిదాత్మానందగారి 'వేమన పద్యములు - అంతరార్థము' ప్రవచనములలో ఒంట పట్టించుకున్న సారాంశము. పూజ్య శ్రీ స్వామి చిదాత్మానంద గారికి ధన్యవాదములతో...)*